# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 10 మార్చి, 2026 | పేజీలు :08


## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సుడా చైర్మన్



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పట్టణంలోని 14, 15, 16, 17, 18 వ డివిజన్‌లలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రజా పాలనలో ప్రగతి ప్రణాళిక భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్, స్థానిక కార్పోరేటర్లు పాల్గొన్నారు.

# రైతు బంధు వస్తుందని అన్నదాత ఎదురు చూపు

### మున్సిపల్ కౌన్సిలర్ ఆత్మీయ సత్కారంలో కెటిఆర్ విమర్శ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధును పక్కన పెట్టి రాహుల్ బంధు పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సీటును కాపాడుకుంటున్నాడనీ బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సోమవారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో నూతనంగా గెలుపొందిన సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ లకు ఆత్మీయ సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరై మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి, కౌన్సిలర్ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాహుల్ గాంధీ కుటుంబానికి ఎప్పుడు ఇబ్బంది అయినా వేల కోట్ల రూపాయలు పంపించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని, అందుకే రాహుల్ గాంధీ కోసం బ్రహ్మాండమైన ఈ కొత్త పథకాన్ని తెలంగాణలో తీసుకువచ్చారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలోని రైతన్నలంతా తమకు రైతు బంధు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ పెంచి ఇస్తామన్న నిధులను ఇస్తుందని ఎదురు చూస్తూ ఉంటే రేవంత్ రెడ్డి రైతు బంధును ఎగగొడుతున్నాడని మండిపడ్డారు. ఇప్పటికే మూడు సార్లు రైతు బంధును ఎగగొట్టిన రేవంత్ రెడ్డి, ఈసారి కూడా రైతు బంధును ఎగగొట్టాడని విమర్శించారు. ముఖ్యమంత్రి తన సీఎం పీఠం కాపాడుకోవడానికి ఎప్పటికప్పుడు రాహుల్ గాంధీకి ఆయన కుటుంబానికి అడ్డగోలుగా డబ్బులు పంపుతున్నారని విమర్శించారు. అందుకే హైదరాబాద్ నుంచి మొదలుకొని ఖమ్మం దాకా అన్ని చోట్ల పేదల ఇళ్లను కూలగొట్టి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చి డిక్లరేషన్ల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతో పాటు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వంటి ప్రతి ఒక్కరూ తెలంగాణకు వచ్చి 100 రోజుల్లోనే తాము ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. అందుకే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను మొదటి క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పించి అమలు చేస్తామని రాహుల్ గాంధీతో సహా అందరూ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ తెలంగాణ ప్రజలకు బాకీ పడిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుల ఉమ, తోట ఆగయ్య, వెలిచాల రాజేందర్ రావు, చిక్కాల రామారావు,జిందం కళ చక్రపాణి, న్యాలకొండ అరుణ పాల్గొన్నారు.



## శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష



### కలెక్టర్ చిత్రా మిశ్రా

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ షెడ్యూల్ కులముల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల రెవెన్యూ అధికారి నూతన కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలించి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మండలంలో రెవెన్యూ శాఖ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని సూచించారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్ల పై ఎక్కడ చెత్త ఉండటానికి వీలు లేదని, పిచ్చిమొక్కలు,తొలగించాలనిఖాళీ స్థలాలో చేత్త పేరుకు పోకుండా సంబంధిత యాజమాన్యులు బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.షెడ్యూల్డ్ కులముల బాలుర వసతి గ్రహం ను ఆకస్మికంగా తనిఖీ చేసి డైనింగ్ హాల్, కిచెన్ పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని, వార్డెన్ సమయపాలన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాటించాలని విధులలో నిర్లక్ష్యం చెస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ జగదీశ్వర రావు, రామ్మోహన చారి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు. **అర్జీలను పరిష్కరించాలి:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సంపూర్ణ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు నిర్మాణం చేసినప్పటికీ మొదటి విడత బిల్లు డబ్బులు రాలేదని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/చొప్పదండి:** మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలురు పాఠశాలలో పదవ తరగతి విధ్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే గుణాత్మక భోధన లభిస్తుందన్నారు. విధ్యార్థుల సమగ్ర అభివృద్ధి పాఠశాల స్థాయిలోనే రూపుదిద్దుకుంటుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య మాట్లాడుతూ విధ్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరతారన్నారు. మండల విద్యాధికారి పి.మోహన్ మాట్లాడుతూ వివిధ రంగాలలో రాణించిన వ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలని, తద్వారా స్ఫూర్తి పొంది వారి బాటలో నడుస్తూ విజయ తీరానికి చేరవచ్చన్నారు. హెచ్ఎం రాజిరెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులు విలువలతో కూడిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ సమయ పాలనతో పాటు క్రమం తప్పకుండా శ్రమిస్తే నిర్ధారించుకున్న లక్ష్యాన్ని చేరుతారన్నారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ, మాజీ జడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, ఉపాధ్యాయులు, విధ్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## నూకపల్లి ఉన్నత పాఠశాలలో మహిళ దినోత్సవ వేడుకలు



**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపల్లి ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్యాల మండల విద్యాధికారి జయసింహారావు పాల్గొన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నారనీ, చిన్నప్పటినుండే విద్యార్థులలో నైతిక విలువలు, సంస్కృతి సంప్రదాయాలను ,నేర్పించి భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు.వారి లో ఆత్మ స్థైర్యాన్ని నింపి సమాజాన్ని శాసించే స్థాయిలో ఆడపిల్లలను తయారు చేయాలని , సమాజంలో వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళల సేవలను కొనియాడారు.అనంతరం పాఠశాల లో పని చేస్తున్న మహిళ ఉపాద్యాయులు సిబ్బంది శ్రీలత, సరిత,.శారద,శాంతలత, సురేఖ ,ప్రమీల లను శాలువలతో సత్కరించి మేమెంటో అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత,ఉపాద్యాయులు అబ్దుల్ జమీల్,నకుమల్ల నర్సయ్య, దేవదాసు,గంగనర్సయ్యలు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ కరాటే దోహదం

**ప్రజాపక్షం/రాయికల్ :** ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్, కరాటే ఎంతో దోహదపడుతుందని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు.ది ఇంటర్నేషనల్ హుయాన్ చుంగ్ నింజాస్ మార్షల్ ఆర్ట్స్ డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫు అకాడమీ తెలంగాణ రాష్ట్రస్థాయిలో జగిత్యాల జిల్లా ధర్మపురిలో జరిగిన 5వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు,కరాటే ఛాంపియన్ షిప్ 2026 రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల సాత్విక్, ముక్కేర శ్రీచందన,గంగాధరి హన్సిత్, కండ్లపల్లి శశాంక్ చందోలి ప్రణీత,పెరుమండ్ల విహారిలు బంగారు పతకాలు,వేల్పుల సాత్విక్, యశోద సాహిత్య,పెరుమండ్ల విశ్వశ్రీలు వెండి పతకాలు,ఇంద్రాల చైత్రిక, వేల్పుల ప్రహర్షిత, స్తంభం నిత్యలు విద్యార్థులు బంగారు పథకం ప్రశంస పత్రం సాధించగా విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పురె శ్రీధర్,నాయకులు తురగ శ్రీధర్, అడ్వకేట్ మచ్చ శేఖర్,బత్తిని నాగరాజు, కునారపు భూమేష్, వేముల రాము,కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ అర్జున్, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కార్మికుల పెండింగు వేతనాలను వెంటనే విడుదల చేయాలి



**ప్రజాపక్షం/కరీంనగర్:** గత ఎనిమిది వారాలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయు కార్మికులకు పెండింగ్లో ఉన్న వేదనాలను వెంటనే విడుదల చేయాలని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ జిల్లా అధికార యంత్రంగాన్ని డిమాండ్ చేశారు. శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కార్మిక ఉద్దేశించి మాట్లాడుతూ పని ప్రదేశాలలో కార్మికులకు కనీసం మంచినీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని, పని ప్రారంభం అప్పుడు పని ముగిసిన తర్వాత రెండు సార్లు ఫోటోలు తీయడం వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. సాఫ్ట్వేర్ ప్రాబ్లం తో ఫోటోలు మ్యాచ్ కాకపోవడం వల్ల కార్మికులు పని నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొత్తగా పని కార్డు కోసం అప్లై చేస్తున్న వారికి జాబ్ కార్డు ఇవ్వడం లేదని కేవలం ఇందిరమ్మ ఇండ్ల సాంక్షన్ అయిన వారికి మాత్రమే ఇస్తామని సమాధానం చెబుతున్నారని ఇది కార్మికుల పొట్ట కొట్టడమేనని అన్నారు. కార్మికులందరూ బిజెపి తీసుకొచ్చిన విబి రాంజీ చట్టని రద్దు చేసే అంతవరకు ఐక్యంగా సమరశీల పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కనకం దుర్గాప్రసాద్, ఈ గ్రామ నాయకులు శోభ లక్ష్మి కనకవ్వ, వెంకటవ్వ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## మానేరులో ఘనంగా 10వ విద్యార్థుల వీడ్కోలు




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** కరీంనగర్ మంకమ్మతోటలోని సాయి మానేరు పాఠశాలలో సోమవారం ఉడాన్ 2026 పేరిట నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సంధర్బంగా పాఠశాలకు చెందిన 9వ తరగతి విధ్యార్థులు 10వ తరగతి విధ్యార్థులకు వీడ్కోలు పలికారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యాసంస్థలలో చదువుకున్న జ్ఞాపకాలను తీపి గుర్తులను కాసేపు గుర్తు చేసుకున్నారు. అంతకుముందు ఈ వేడుకలను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించి మాట్లాడారు. విద్యార్థులు 10వ తరగతి పరీక్షలను బాగా రాయాలని సూచించారు. ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పరీక్షలకు హాజరు కావాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు , తల్లిదండ్రులకు, జిల్లాకు రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రముఖ సైకాలజిస్ట్ అనంతచార్య, ప్రిన్సిపల్ సరితారెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం




**ప్రజాపక్షం/కరీంనగర్:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో బాగంగా సోమవారం రోజు కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో 2 కి. మీ రన్, ఎలక్ట్రానిక్ కలెక్షన్ డ్రైవ్ జరిగింది. నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి తో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ 2 కే రన్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరణ డ్రైవ్ ను జెండా ఊపీ ప్రారంభించారు. నగరపాలక సంస్థ ఉద్యోగులు, విద్యార్థులు, ట్రైనీ పోలీస్ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సభ్యలతో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్, ఎమ్మెల్యే సత్యనారాయణ, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి నగరపాలక సంస్థ కార్యాలయం నుండి కలెక్టరెట్ మీదుగా అంభేడ్కర్ స్టేడియం వరకు 2 కే రన్ చేశారు. అనంతరం అంభేడ్కర్ స్టేడియం లో వాకర్స్ తో కలిసి పారిశుధ్య పనులు చేపట్టారు. అంభేడ్కర్ స్టేడియం పరిసర పాంతంలో ప్లాస్టిక్, గాజు ముక్కల వ్యర్థలను సేకరికించడంతో పాటు కలుపు మొక్కలను తొలగించారు. అంబేడ్కర్ స్టేడియం గ్రౌండ్ లో పరిశుభ్రత పనులను చేపట్టారు. ఈ సంధర్బంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... మన నివాస గృహంతో పాటు నగర పరిసరాలను కూడ పరిశుభగా ఉంచుకొవాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో మొదటగా నగర పారిశుధ్యపపై ప్రధాన దృష్టి సారించామని తెలిపారు. నగర వ్యాప్తంగా 66 డివిజన్లలో ప్రణాళిక ప్రకారం పారిశుధ్య పనులు చేపట్టి డివిజన్లను పరిశుభగా మార్చుతున్నామని తెలిపారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ లో నగరపాలక సంస్థ కు మెరుగైన ర్యాంకు వచ్చేలా ప్రజలు సహాకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ పలువురు పాలకవర్గ సభ్యులు, అధికారులు, పోలీస్ ట్రైనింగ్ సిబ్బంది, విద్యార్థులు, వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకు జిల్లా పరిషత్ ప్రైమరీ పాఠశాల విధ్యార్థులు, మెప్మా ఆర్పీలు, కార్యాలయ సిబ్బందితో ర్యాలీ, 2కె రన్ నిర్వహించారుఅనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పెరమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, రాజశేఖర్, రాజు, పాల్గొన్నారు.

## డిఫాల్ట్ మిల్లర్లకు బాకీ తీర్చుటకు అవకాశమివ్వాలని వినతి

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** డిఫాల్ట్ మిల్లర్లకు విధించిన 25 శాతం పెనాల్టీ 12 శాతం వడ్డీని మాఫీ చేసి 4 వాయిదాలలో బియ్యం పెట్టి సివిల్ సప్లై బాకీ తీర్చుటకు అవకాశం ఇప్పించాలని కోరుతూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆద్వర్యంలో సోమవారం కలెక్టర్ చిత్ర మిశ్రాకు వినతి పత్రం సమర్పించారు. మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు ఇప్పించి, డిఫాల్ట్ రైస్ మిల్లర్లు ఆత్మహత్యలకు పాల్పడకుండా నిరోదించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నడిచే రైస్ మిల్ ఇండస్ట్రీ గత కొన్ని సంవత్సరాలుగా నష్టాల ఊబిలో నడుస్తోందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 1/3 రైస్ మిల్లులు డిఫాల్టర్లుగా ఉన్నారని, అందులో భాగంగా ఈ నెల 6న ఒక డిఫాల్ట్ రైస్‌మిల్ సోదరి తణుకు స్వప్న ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయిందన్నారు. సమస్యలను పరిష్కరించి ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న రైస్ ఇండస్ట్రీని కాపాడాల్సిందిగా కోరారు.

## బెల్ట్ షాపులు మూసే వరకు ఉద్యమిస్తాం

**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలో గ్రామ గ్రామాన విచ్చలవిడిగా నడుస్తున్న బెల్టు షాపులను తక్షణమే మూసివేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సింగారావు మాట్లాడుతూ ప్రతిరోజు నిత్యం వందలాదిగా ఫిర్యాదులు అందుతున్నాయని బెల్ట్ షాపుల్లో అర్ధరాత్రి వరకు మద్యం విక్రయిస్తుండడంతో యువత చెడు దారిన పడుతున్నారని మహిళలు చరవాణి ద్వారా ఫిర్యాదులు చేస్తూ ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి సర్పంచ్ ముందుండి బెల్ట్ షాపులను మూసి వేయించాలని మల్లాపూర్ మండలం నుండి బెల్టు షాపుల మూసివేతకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. నర్సింగరావు చేసిన వ్యాఖ్యలతో మండలంలో బెండ్ షాపులు మూతపడతాయో యధావిధిగా కొనసాగుతాయో చూడాలి మరి.

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

**ప్రజాపక్షం/పెగడపల్లి :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం పేరెంటి ఆడపడుచు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 12 మంది లబ్ధిదారులకు రూ.12,01,392 విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి ఆనంద్ కుమార్, ఆర్ఐలు శ్రీనివాస్, జమున,సర్పంచులు గోపాల్, ఉప సర్పంచ్లు శ్యాంసుందర్ రెడ్డి,విష్ణు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యాదవ కుల సంఘం అధ్యక్షుడిగా రాజమల్లు

**ప్రజాపక్షం/పెగడపల్లి :** మండలంలోని ఏడుమోటలపల్లి యాదవ సంఘం గ్రామ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. యాదవ సంఘం అధ్యక్షులుగా వీరబోయిన రాజమల్లు, ఉపాధ్యక్షులుగా వీరబోయిన తిరుపతి, కోశాధికారిగా సలెందుల రవి ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాజమల్లు మాట్లాడుతూ యాదవ కులస్తుల, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని,యాదవుల హక్కుల కోసం పోరాడుతానన్నారు.

# నానో ఫెర్టిలైజర్స్ వాడకంపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నానో ఫెర్టిలైజర్స్ వాడకం వలన కలిగే ప్రయోజనాలు, వాటి యొక్క ఉపయోగించే పద్ధతులను రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ రవీందర్ రావు పాల్గొని మాట్లాడారు వరిలో మేలైన రకాల సాగు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకి వివరించారు, నూనె గింజల సాగు దాంట్లో మెలకువలను లాభాలను వివరించడం జరిగింది.అనంతరం మండల వ్యవసాధికారి అనూష మాట్లాడుతూ..కిచెన్ గార్డెన్ వంటి అంశాల పైన రైతులకి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కె.వి.కె రామగిరి సైంటిస్ట్ వినోద్ కుమార్, ఉద్యానవన అధికారి జ్యోతి,సర్పంచ్ రవీందర్ రావు,మండల వ్యవసాయ అధికారి J .అనూష, విస్తరణాధికారులు శ్రీలేఖ,సౌమ్య తో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** మల్లాపూర్ మండలం గుండంపల్లి ఓర్రె నుండి అక్రమంగా ఇసుకను రెండు ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇద్దరు డ్రైవర్లను పోలీసులు పట్టుకున్నారు. రెండు ట్రాక్టర్ లలో ఇసుకను గుండంపల్లి నుండి జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామానికి తీసుకొని వస్తుండగా గ్రామ శివారులో సోమవారం స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.గుండంపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్లు వల్లేపు మణి కుమార్, పొంగేవాడు సంతోష్ తమ యజమాని జక్కుల రాకేష్ ఆదేశాల మేరకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపారు.కాగా గ్రామ పరిపాలన అధికారి సుంకం తిరుపతి ఫిర్యాదు మేరకు ఇద్దరు డ్రైవర్ల తోపాటు రెండు ట్రాక్టర్ల యజమాని జక్కుల రాకేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో 2కె రన్

**ప్రజాపక్షం/కోరుట్ల :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రణాళిక' లో భాగంగా సోమవారం ఉదయం కోరుట్ల పట్టణంలో '2కే రన్' ఉత్సాహంగా నిర్వహించారు. కృష్ణా మందిరం నుండి గోదాం చౌరస్తా వరకు నిర్వహించారు.'2కే రన్' మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత, మున్సిపల్ కమిషనర్ రవీందర్, కౌన్సిలర్లు, పురపాలక సంఘం సిబ్బంది, యువతీ యువకులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి వార్డులో శ్రమదానం నిర్వహించాలని, కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్లను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ ఇంటి వద్ద తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, మార్కెట్కు వెళ్లేటప్పుడు బట్ట సంచులను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మున్సిపల్ కౌన్సిలర్లు చిట్యాల లక్ష్మీ నారాయణ, మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, అబ్దుల్ రహీం, కాంగ్రెస్ పట్టణ మాజీ పట్టణ అధ్యక్షుడు అక్బర్, పట్టణ సామాజిక కార్యకర్తలు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పారమితలో త్రింశత్ వైభవం ముగింపు వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్లోని మంకమ్మతోట లోని పారమిత ఉన్నత పాఠశాలలో త్రింశత్ వైభవం అనే పేరుతో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకలలో భాగంగా రెండవ రోజు ముగింపు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు చేసిన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే ఆహ్లాదకరమైన నృత్య ప్రదర్శనలు, భక్తి పారవశ్యమైన గేయాలాపనలు, పరమ శివుని శివతాండవం, తెలంగాణ రాష్ట్ర పోరాట పటిమ గల సమ్మక్క సారలమ్మలు సాహసం, తెలంగాణ జానపద కేళీల హారివిల్లు, నయనానందకరంగా ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. పారమిత పూర్వ విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ పారమిత పాఠశాల అనే అందమైన వృక్షం నీడన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి అందరికీ



ఆదర్శప్రాయంగా నిలిచామని అందుకు గర్వంగా ఉందన్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల్లోని పాఠాలు మార్కులకే పరిమితం కాకుండా ప్రపంచంలో శరవేగంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తనను తాను సవరించుకునే మానసిక పరిపక్వతను అలవరచుకుని ఆ జ్ఞానాన్ని నిజ జీవితానికి అన్వయించుకుని భవిష్యత్తుకు మంచి బాట వేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేష్ ప్రసాద్, ప్రాచీ,గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** తెలంగాణ యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పసిలేటి సదయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నూతన కమిటీని ప్రకటించారు.గౌరవ జిల్లా అధ్యక్షులుగా బొడ్డుపల్లి రామ్మూర్తి,జిల్లా అధ్యక్షులుగా టాంక్ జై దేవ్ లడ్డు,వర్కింగ్ ప్రెసిడెంట్గా గోలి తిరుపతి,ఉపాధ్యక్షులుగా అడప మహేష్,వెన్నంపల్లి మల్లన్న,ప్రధాన కార్యదర్శిగా కంది సంపత్,కోశాధికారిగా పసిలేటి సదన్న,సంయుక్త కార్యదర్శులుగా ఆకుదారి వెంకటేష్,సలేంద్ర రాజయ్య,ప్రేమ్ సాగర్,గౌరవ సలహాదారుగా ఈర్ల రామన్న, ప్రచార కార్యదర్శిగా వడ్నాల తిరుపతి,మరియు కమిటీ సభ్యులుగా రంగు నాగ నిఖిల్,ముత్యాల తిరుపతి,గుర్రాల సంతోష్ నియామకమయ్యారు.అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి సాగర్ రోడ్డులోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి మంజులతో పాటు మహిళా ఉపాధ్యాయులతో కేక్ కట్ చేయించి,శాలువాలతో వారిని సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం జిల్లాలోని యూట్యూబర్ల సంక్షేమం కోసం,సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.



## మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణ కేంద్రంలోని షాదీ ఖానాలో సోమవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ ముస్లీం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు .ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. జగిత్యాల జిల్లాలో 590 మంది మహిళలు కుట్టు మిషన్లు కావాలని దరఖాస్తు చేసుకున్నారని మంత్రి తెలిపారు. మొదటి విడతలో 590 మంది మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని మరి కొంత మందికి 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికల కార్యక్రమంలో అందజేస్తామన్నారు.జిల్లాలో మైనార్టీ రుణాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత శాఖ మంత్రి తో మాట్లాడి రుణాలు అందించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.



**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా పారిశుధ్యం పెండింగ్ ఫైళ్ల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు మంత్రి సూచించారు. 99 రోజుల ప్రణాళికలో గ్రామ, పట్టణాలలో ఉన్న సమస్యలను పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటివద్దనే ఎఫ్ఐఆర్ నమోదు




**ప్రజాపక్షం/వీణవంక:** మండలంలోని శ్రీరాముల పేట గ్రామానికి చెందిన వృద్ధురాలు నార్ల కమలమ్మ (70)కు చెందిన రెండున్నర తులాల బంగారు పుస్తెల త్రాడు దొంగతనానికి గురి కాగా పోలీసులు ఆమె ఇంటి వద్దనే ఆన్సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి కాపీని ఫిర్యాదుదారురాలికి అందజేశారు. సోమవారం ఉదయం గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఆమె మెడలోని రెండున్నర తులాల బంగారు పుస్తెల తాడు తెంపుకుని ఎత్తుకుపోయారు. అట్టి బంగారం విలువ రూ. 80 వేలు వరకు ఉంటుందని శ్రీరాములపేట గ్రామ సర్పంచ్ ద్వారా సమాచారం అందుకున్న జమ్మికుంట రూరల్ సిఐ కె.లక్ష్మి నారాయణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/ముత్తారం :** గోదావరిఖని పట్టణంలో సగర ఉప్పార సంఘము భవనంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దార్ల రవికాంత్ సోదరి లహరి ప్రసాద్ చారి వివాహానికి అడవిశ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్ మాజీ వార్డు సభ్యుడు ఆపోజిట్ అశోక్ చారి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట వార్డు సభ్యులు స్వామి,మాజీ వార్డు సభ్యుడు మాగ రవీందర్,ఆకోజు అశోక్ చారి,రమేష్ చారి,ఉమాశంకర్, సయ్యద్ పాషా,బొద్దు సతీష్,రాంబాబు, దేవేందర్, రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్లో పెట్టవద్దు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 179 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 53, గృహ నిర్మాణ శాఖకు 29, డీఆర్డీఓ – 20, సంక్షేమ శాఖకు – 14, జిల్లా పంచాయతీ కార్యాలయం, ఎండీ సెస్ – 12, ఉపాధి కల్పన శాఖ, వైద్య శాఖ, ఈఈ పీఆర్ కు చొప్పున – 04, పౌర సరఫరాల శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున 03, విద్యా శాఖ, ఈఈ ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, మిషన్ భగీరథకు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎక్సైజు శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, డీటీఆర్ఓ, పశు సంవర్ధక శాఖ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** పట్టణ అభివృద్ధిలో భాగంగా పారిశుధ్య నిర్వహణకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి కోరారు. సిరిసిల్ల పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం ఉదయం అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు 5కే రన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బతుకమ్మ ఘాట్ వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ కా చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడారు. గతంలో సిరిసిల్ల పట్టణం సాధించిన అవార్డులను మళ్లీ సాధించేందుకు ప్రజలందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త మరియు పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతో సిరిసిల్ల పట్టణాన్ని స్వచ్ఛమైన, పర్యావరణ రహిత పట్టణంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిల్ సభ్యులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీగా ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల కార్యక్రమాల అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఆయా శాఖల అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రతి జిల్లా కార్యాలయం, సిరిసిల్ల, వేములవాడ, ఆయా ప్రాంతాల్లోని జిల్లా కార్యాలయాలు, మున్సిపల్, తహసీల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో స్వచ్ఛత.. పరిశుభ్రత పనులు పక్కాగా చేయాలని, ఆయా శాఖల అధికారులు, మండల అధికారులు పెండింగ్ ఫైళ్ల పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో నిరుపయోగ వస్తువులు, చెత్తాచెదారం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మహిళలు అని రంగాల్లో ముందు ఉండాలని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మల్లాపూర్ వెంకటరావుపేట పాతధామరాజుపల్లి, కొత్తదామరాజుపల్లి ఓబులాపూర్ మొగిలిపేట గ్రామాలలో గ్రామ మహిళా సమైక్య భవనాలకు మహిళలు ప్రజాప్రతినిధులతో కలిసిభూమి పూజ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు సిద్ధంగా ఉందని ప్రతిపక్ష పార్టీల నాయకులు చెప్పే అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు అన్నారు. అలాగే 80 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను,పలువురి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. గొర్రెపల్లి సర్పంచ్ ఎలేటి వెంకటరెడ్డి, వాల్గొండా సర్పంచ్ తోపారపు వసంత, వాల్గొండా తండా సర్పంచ్ ధరం సోత్ సురేందర్ కాంగ్రెస్ పార్టీ లో చేరగా నర్సింగరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు కనుమూల వెంకటేష్, రొండ్ల రాజేశ్వరి రాజారెడ్డి,గోల్కొండ కళా రమేష్, ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య,నాయకులు జలపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నల్ల రాజన్న,బాపురెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ,ప్రజా ప్రతినిధులు ,కాంగ్రెస్ కార్యకర్తలు ,ఐకెపి మహిళ సభ్యురాలు ,తదితరులు న్నారు.

## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మెట్‌పల్లి పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పరిశీలించారు.ఈ సందర్భంగా జెసిబి యంత్రం మరియు పారిశుధ్య సిబ్బందితో స్మశాన వాటిక పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించే పనులు చేపట్టడంతో పాటు వాటిని ట్రాక్టర్ల ద్వారా తరలించడం జరిగింది. అలాగే స్మశాన వాటికలో చెడిపోయిన బోరును మరమ్మత్తు చేయించి నీటి సమస్యను పరిష్కరించామని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొద్ద ఆనంద్, గుడికందుల అజయ్,వేణుగోపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,ఆర్పో మీర్జా అస్మతుల్లా బేగ్,ఆర్ఐ శ్రీధర్,మెప్మా టీఎంసీ సోమిడి శివ,ముజీబ్,అశోక్,నరేష్,నిజాం,పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో నేటితో ముగిసిన శివకల్యాణ ఉత్సవాలు



**ప్రజాపక్షం వేములవాడ:** రాజన్న ఆలయం లో జరుగుతున్న శివకళ్యాణ మహోత్సవాలు ఐదో రోజు ఉదయం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఔపాసనం, బలిహరణం, ఆవాహిత హోమం, జయాది హోమం, పూర్ణాహుతి, నాగవల్లి, త్రిశూల యాత్ర తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అవభృథ స్నానం కూడా నిర్వహించబడింది. రాత్రి ఉపచారాలతో కూడిన ఏకాదశ ఆవరణ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో ఆవరణంలో ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వనవేదం పారాయణాలు, వేదాంగాలు, శాస్త్రాలు, పురాణాలు, సంగీతం, వాయిద్యాలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా మౌన ప్రదక్షిణతో ఏకాదశ ఆవరణ పూజల, అనంతరం రాత్రి ఏకాంత సేవతో కార్యక్రమాలు ముగిశాయి. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా త్రిశూల యాత్ర కోసం ప్రత్యేక గుండం ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు అన్ని పూజా కార్యక్రమాలను ఎలాంటి లోటు లేకుండా ఘనంగా నిర్వహించారు. శివకళ్యాణ మహోత్సవాల్లో భాగంగా జరిగిన శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి కళ్యాణం, రథోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ అర్చకులు, వేద పండితులు, జంగం అర్చకులు సాంబశివు, రవికుమార్, రాజశేఖర్,రాజు మనోహర్ పాల్గొన్నారు.

## ఆలయంలో పోయిన బ్రాస్లెట్ భక్తునికి తిరిగి అప్పగింత



**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుడు పోగొట్టుకున్న విలువైన బంగారు బ్రాస్లెట్‌ను ఆలయ సిబ్బంది నిజాయితీగా తిరిగి అప్పగించారు. వరంగల్ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన రేసు సతీష్ స్వామివారి దర్శనానికి ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు చెందిన నాలుగు తులాల బంగారు బ్రాస్లెట్ సుమారు 8 లక్షల విలువైనది ఆలయంలో ఎక్కడో పడిపోయింది. ఆలయంలో ఔట్‌సోర్సింగ్ స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్న డప్పు నాగమణికి ఆ బ్రాస్లెట్ దొరికింది. ఆమె వెంటనే ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ పోలీసు సిబ్బందికి అందజేశారు. అనంతరం బ్రాస్లెట్ పోగొట్టుకున్న భక్తులు ఆలయానికి వచ్చిన తరువాత ఎంక్వయిరీ నిర్వహించి, ధృవీకరించిన అనంతరం తిరిగి అప్పగించారు. నిజాయితీగా వ్యవహరించి బ్రాస్లెట్‌ను అప్పగించిన డప్పు నాగమణిని ఆలయ అధికారులు అభినందించారు. ఆలయ ఈవో ఎల్ రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఆమెకు స్వామివారి, అమ్మవార్ల వస్త్రం లడ్డూ ప్రసాదం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో సోమవారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పర్యటించి గోదావరి నదీ తీరంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా గోదావరి తీరం వద్ద పారిశుధ్య పరిస్థితులను ఆయన పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న శుభ్రత పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోదావరి నదికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యం శుభ్రత పనులు నిర్వహిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించాలని ఆదేశించారు.గోదావరి తీర ప్రాంతంలో చెత్తను సమయానికి తొలగించడం, చెత్త బుట్టలను ఏర్పాటు చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆయన సూచించారు.2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో గోదావరి నది తీరంలో పారిశుధ్యం మరియు స్నాన ఘాట్ల పనులపై ఇప్పటినుంచే తగిన శ్రద్ధ వహించి భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అనంతరం ధర్మపురి పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి O.P. సేవలు, ఐపీ సేవలు, రికార్డ్స్, ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్ కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవల గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్, జిల్లా ఆస్పత్రి కోఆర్డినేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ , మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాసరావు,తహసీల్దార్ శ్రీనివాస్,ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

## పుష్కరాల ఏర్పాట్లపై మంత్రి అడ్లూరి సమీక్ష

**ప్రజాపక్షం/ధర్మపురి :** 2027 లో ధర్మపురి కేంద్రంగా జరుగనున్న గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై సోమవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయ ఈవో కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో దేవాలయ అభివృద్ధి పనులపై విస్తృతంగా సమీక్షించారు. ముఖ్యంగా ఆలయ అభివృద్ధిలో అతి ముఖ్యమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న గోదావరి నది పుష్కరాలకు దేశ నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా సమగ్ర ప్రణాళికతో పగడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్,ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాస్,మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ,కమిషనర్ శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి: అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/జగిత్యాల:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని జగిత్యాల జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 56 మంది హాజరై తమ వినతులను అదనపు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంతో పాటు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోవడానికి ప్రజావాణికి వస్తారన్నారు. అధికారులు ప్రజల వద్ద స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహా రావు తదితరులు ఉన్నారు.

## ఇసుక లైసెన్స్ చట్ట విరుద్ధంగా ఉపయోగిస్తున్న మాజీ ప్రజాప్రతినిధి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** మోతె గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధి ఇసుక వ్యాపారి తన డంపింగ్ యార్డు నందు ఇసుక నిల్వ ఉంచకుండా తన పలుకబడి, పరపతిని ఉపయోగించి, తన ఇష్టారాజ్యంగా ఎక్కడ పడితే అక్కడ ఇసుకను డంపింగ్ చేసి ప్రభుత్వ ఆదాయానికిగండి కొడుతూ అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో జగిత్యాల జిల్లా కలెక్టర్ పిర్యాదు చేసిన మోతె గ్రామ ప్రజలు. పిర్యాదులో పేర్కొన్న వివరాలు మోతె గ్రామానికి చెందిన లైసెన్స్ తో కూడిన ఇసుక వ్యాపారికిగ్రామము నందు ఇసుక డంపింగ్ యార్డు ఉన్నాకూడాతన యొక్క ఇసుక డంపింగ్ యార్డు నందు గల ఇసుకను సదరు వ్యక్తి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారముగా ఇసుకను అమ్ముకోవల్సియుండగా సదరు వ్యక్తి తాను తీసుకుని వచ్చే ఇసుకను తన డంపింగ్ యార్డు నందు నిలువ చేయకుండా అక్రమంగా గ్రామములోనిఇతర ప్రదేశాలకు తరలించి నిల్వ చేసుకోవడం లేదా తనకున్న పరపతిని ఉపయోగించి నేరుగా వినియోగదారునికి సప్లయి చేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని అన్నారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని గ్రామ ప్రజలు గోరాబి, షేక్ గోరిబా, హుస్సేన్ బి, కరీం బి, ఇమయమ్ బి, షేక్ అద్దర్, ఎస్.కే రూథర్ కోరుతున్నాము.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని ముత్యంపేట ప్రభుత్వ పాఠశాలలో మల్లాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేవెళ్లి తిరుపతి ఆధ్వర్యంలో లయన్స్ క్వెస్ట్ టీచర్ ట్రైనింగ్ వర్క్ షాప్ ను సోమవారం చేపట్టారు. కెమెరాకు మెట్పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేలుమల శ్రీనివాస్ రావు అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో విద్యార్థులకు ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన కిట్లు ట్రైనింగ్ బుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి దామోదర్ రెడ్డి మల్లాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేవెళ్లి తిరుపతి మెట్పల్లి అధ్యక్షులు శ్రీనివాసరావు, నరేష్, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నగేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

**ప్రజాపక్షం/ఆదిలాబాద్‌రూరల్:** ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ చంద్రకథ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా శ్రమిస్తున్నారని, వారికి సమాన పనికి సమాన వేతనం, తగిన గౌరవం కల్పించాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు హెమలత, రుక్మిణి, సుశీల తదితరులు, దుర్గాబాయి, పుష్ప,లక్ష్మి , సంగీత, రుక్మాబాయి, పాల్గొన్నారు.

## గ్రామాలకు ప్రత్యేక బస్సు కల్పించాలని వినతి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లాలోని పలు గ్రామాల నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని న్యూ వెల్మల్ గ్రామ సర్పంచ్ రాచకొండ సాగర్ కోరారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) దర్శనం భోజన్న ను కలిసి గ్రామస్తులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ముఖ్యంగా అక్కాపూర్,ముతాపూర్, న్యూ వెల్మల్, బొప్పారం, కూచన్ పల్లి గ్రామాల మీదుగా సోన్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని, తద్వారా విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవడానికి అవకాశం ఉంటుందని వారు విన్నవించారు.ఈ వినతిపై డీఈవో సానుకూలంగా స్పందిస్తూ,పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. వెంటనే డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాచకొండ సాగర్ తో పాటు విడిసి క్యాషియర్ జిలకర వేణు,గ్రామస్తులు అట్టొలి సురేందర్,ధోని భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ వెంకటేశ్వరు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదననపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి,తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,''ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక '' కార్యక్రమాన్ని ప్రతిష్టంగా అమలు పరచాలని పేర్కొన్నారు.త్వరలోనే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవ్వనున్నందున, మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలకు వెళ్ళి,విద్యార్థులతో మాట్లాడి వారికి సూచనలు చేయాలని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజీతో చేడ్వాయి వాసుల అవస్థలు

### అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నా తప్పని తిప్పలు

**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట్ మండలంలోని చేడ్వాయి గ్రామస్థులు లో వోల్టేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కుమ్మరి వాడ కాలనీలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉండటంతో గృహ అవసరాలకు విద్యుత్ వినియోగించుకోలేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణలో సమతుల్యత లోపించడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని రెండు వీధులకు సంబంధించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఒకే చోట ఉన్నాయి. ఇటీవలే విద్యుత్ శాఖ అధికారులు కొత్తగా మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినప్పటికీ ఆశించిన ఫలితం దక్కడం లేదు. కొత్తగా అమర్చిన ట్రాన్స్‌ఫార్మర్‌కు అతి తక్కువ సంఖ్యలో కనెక్షన్లు ఇవ్వగా, పాత ట్రాన్స్‌ఫార్మర్‌పైనే అధిక భారం పడుతోంది. దీనివల్ల లో వోల్టేజీ సమస్య తలెత్తి ఇళ్లలోని ఫ్యాన్లు తిరగకపోవడం, బోర్లు పని చేయకపోవడంతో నీటి సరఫరాకు ఆటంకం కలుగుతోంది. రాత్రి సమయాల్లో కనీసం బల్బులు కూడా వెలగని పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ కిషన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే క్షేత్రస్థాయిలో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పాత ట్రాన్స్‌ఫార్మర్‌పై ఉన్న అదనపు కనెక్షన్లను కొత్త దానికి మళ్లించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## హాస్టల్ వర్కర్లకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

### ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేష్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఎస్‌సిడిడి పరిధిలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో ఔట్‌సోర్సింగ్/యాక్టివిటీ విధానంలో పనిచేస్తున్న కార్మికుల కు పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలనీ కలెక్టరేట్ కార్యాలయంలో షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేష్ మాట్లాడుతూ పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో వర్క్ చేస్తున్నా వంట కార్మికులు,స్లీపింగ్ నైట్ వాచ్‌మెన్, డే వాచ్‌మెన్, శానిటేషన్ వర్కర్లకు గత 13 నెలలుగా జీతాలు లేక తీవ్రంగా ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు పరిశుభ్రత , భోజనం భద్రతతో అత్యంత కీలకమైన పనులు నిర్వారాయంగా నిర్వహిస్తున్నప్పటికీ వీరికి నేటికీ జీతాలు ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడం ఇబ్బందికరంగా ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం వంట కార్మికులకు జీవో ఎంఎస్ నంబర్ 49 ప్రకారం వేతనాలు నిర్ణయించినప్పటికీ ఆ జీవో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న 13 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, జీవో ఎంఎస్ నంబర్ 60 ప్రకారం పూర్తి జీతాలు అమలు చేయాలని, అర్హులైన ఉద్యోగుల పేర్లు ఐఎఫ్‌ఎమ్‌ఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని, ఉద్యోగ భద్రత,ఈపిఎఫ్,ఈఎస్ఐ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని, ప్రతి నెల మొదటి వారంలోనే జీతాలు చేసి,జీవో ఎంఎస్ నెంబర్ 60ను అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న,షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ (ఎస్‌సిడిడి) అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియూ నాయకులు గిల్లి రాకేష్,రాధా,వరలక్ష్మి , సంధ్య, సంతోషి, నయనతార తదితరులు పాల్గొన్నారు.

## నిట్టూర్పులే ప్రయాణికుల నీడలు..

### శాశ్వత బస్ షెల్టర్ కావాలని ప్రయాణికుల విజ్ఞప్తి



**ప్రజాపక్షం / లక్షెట్టిపేట :** మండుతున్న వేసవి ఎండల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని ఉత్కూర్ అంబేద్కర్ చౌరస్తాలో నిత్యం ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ, వారికి కనీస నీడ కరువై అల్లాడిపోతున్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిర్మల్ వైపు వెళ్లే వారితో పాటు మంచిర్యాల వైపు వెళ్లే ప్రయాణికులు ఈ చౌరస్తాలోనే బస్సుల కోసం వేచి చూడాల్సి ఉంటుంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నా అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థం కనీస ఏర్పాట్లు చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా వేసవి కాలం ప్రారంభంలోనే అధికారులు గ్రీన్ క్లాత్ (పచ్చటి నెట్) సహాయంతో ఇక్కడ తాత్కాలికంగా నీడ ఏర్పాటు చేసేవారు. కానీ ఈ ఏడాది ఇప్పటి వరకు అటు మున్సిపల్ అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. ఫలితంగా ముసలివారు, మహిళలు, చిన్నపిల్లలు మండుటెండలో నిలబడలేక చెట్ల నీడ కోసం, సమీపంలోని దుకాణాల వద్దకు పరుగులు తీయాల్సి వస్తోంది. ప్రస్తుతం మున్సిపాలిటీకి కొత్త కార్యవర్గం బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, పాలకులు ప్రయాణికుల కష్టాలను గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. ఏటా తాత్కాలిక షెడ్లతో కాలక్షేపం చేయకుండా, పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ఇక్కడ శాశ్వత బస్ షెల్టర్ నిర్మించాలని, స్థానిక ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. అంబేద్కర్ చౌరస్తా వంటి కీలక ప్రాంతంలో కనీస వసతులు కల్పించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక నీడను ఏర్పాటు చేయడంతో పాటు, శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలని కోరుతున్నారు.

## బైంసాలో రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద (ఎస్.ఎం.ఏ.ఎం) వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆధునిక వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందజేశారు.బైంసా, కుంటాల, కుభీర్ మండలాలకు చెందిన పలు గ్రామాల రైతులకు స్ప్రే పంపులు,రోటవేటర్లు తదితర ఆధునిక వ్యవసాయ పరికరాలను ఎమ్మెలే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం,అభివృద్ధి ప్రధాన లక్ష్యమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటే చిన్న,మధ్య తరహా రైతులు కూడా ఆర్థికంగా బలపడతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

### ఐటీడీఏ పీఓ యువరాజ్ మార్మాట్



**ప్రజాపక్షం/ఉట్నూర్ :** ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ పిఓ యువరాజ్ మార్మాట్ అన్నారు. సోమవారం కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కడెం గ్రామానికి చెందిన జామ్లాబాయ్ తనకి వ్యవసాయ క్షేత్రానికి పైపులు మంజూరు కల్పించామని, సిర్పూర్(యు) మండలం సిర్పూర్ గ్రామానికి చెందిన గేడం గజానంద్ తనకి ఏకలవ్య పాఠశాలలో స్లీపర్ ఉద్యోగం కొరకు కోరారు. సిరికొండ మండలం సిరికొండ గ్రామానికి చెందిన రామారావు తనకి సోలార్ పంపు సేంట్ మంజూరు కొరకు అర్జీ కోరారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కౌటాల ఎంఇఒగా నానాజీ బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం / కౌటాల :** కౌటాల మండల నూతన విద్యాధికారిగా గోడామ్ నానాజీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం గుండాయిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నానాజీ కౌటాల మండల ఎంఇఒగా బాధ్యతలు చేపట్టగా ఆయనకు మండలంలోని విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నానాజీ మాట్లాడుతూ మండలంలో విద్యా అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతలమానేపల్లి మండల విద్యాధికారి పి. జయరాజు, ప్రధానోపాధ్యాయులు గావుడే హనుమంతు, అరుణ్, రామచందర్ రావు, సిసిఓ సుమన్, ఎంఐఎస్ లల్లాజీ, సిఆర్‌పిలు గంధం ప్రకాష్, లాలాజీ, మహేష్ పాల్గొన్నారు.

## శాస్త్రినగర్ కాలనీలో రోడ్డు మరమ్మతులు పూర్తి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని శాస్త్రి నగర్ దక్షిణ భాగంలో గత కొన్ని రోజులుగా అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది.కాలనీలోని రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులు,స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయంపై 'ప్రజాపక్షం' పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు.ఈ నేపథ్యంలో ఆదివారం రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టి పూర్తి చేశారు.గుంతలుగా ఉన్న ప్రాంతాల్లో మొరం మట్టిని వేసి చదును చేయడంతో వాహనదారుల కష్టాలు తీరాయి.రోడ్డు సౌకర్యంతో పాటు కాలనీలో పారిశుద్ధ్య పనులు కూడా మెరుగుపడటంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనం ప్రతిరోజు క్రమం తప్పకుండా కాలనీకి రావడంతో పరిసరాలు శుభ్రంగా ఉంటున్నాయని వారు తెలిపారు.కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపడుతుండటంతో శాస్త్రినగర్ నివాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండల కేంద్రంలో పిఏసిఎస్ సొసైటీ లో నాఫెడ్, తెలంగాణ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో నూతనంగా సోమవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులను సన్మానించి మాట్లాడతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని అమ్మాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు నీలిమ రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిషోర్,నానక్ సింగ్,మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,మండల కన్వీనర్ శివా రెడ్డి, జహీర్,సాబ్లే సంతోష, సిఇఓ గోలి స్వామి, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం సకాలంలో అందించాలి

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందజేయాలని సర్పంచ్ పొట్టే ఉమ సూచించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట్ మండలంలోని బొంబాయిగూడ, దరోగపల్లి, మొట్లగూడ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం ఆమె బొట్టుపల్లి కృష్ణవేణితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం ఎర్రగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, హరీష్, సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులు రాణించాలి

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని రెయిన్‌బో పాఠశాల ఆవరణలో నిన్న రాత్రి పునకోసి చోట కాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్.కల్వకుంట సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ఇండియన్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ శ్రీనుబాబు, ఎంపీటీసీ సాయిలు,16వ వార్డు కౌన్సిలర్ హర్ష వనజ మురళి,జగిత్యాల ఇన్స్ట్రక్టర్ అండ్ ఎగ్జామినర్ ఆర్మూల పవన్ తదితరులు హాజరయ్యారు. సుమారు 200 మంది విద్యార్థులు ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కరాటే కోచ్‌లు ఆర్మూల పవన్, గంగాధర్, ఆకాశ్, రాజ్‌కుమార్, మహోదయ, జగన్, శ్రీలేఖతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రవన్న ఆశయాన్ని కొనసాగిద్దాం...

### సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ఆలియాస్ రవన్న పదవ వర్ధంతి సభ సోమవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగింది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు, జోహార్లు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ, కామ్రేడ్ రవన్న ఖమ్మం జిల్లా పోరాట కౌగిళ్లలోంచి విప్లవ శక్తిగా, శ్రామికుడుగా ఎదిగిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకుడిగా, కామ్రేడ్ రవన్న ప్రజాపంథా బాటను నమ్మి ఆచరించాడు. అతివాద, మితవాద విధానాలను వ్యతిరేకించాడు. ప్రతి కమ్యూనిస్టు ప్రజలతో మరింత సన్నిహితంగా అభిమాన నాయకుడి బాగా ఎదగాలని కోరుకున్నాడు. తన ప్రత్యేక కృషి ద్వారా ఎందరినో కార్యర్తలుగాను, నాయకులుగాను సానుభూతిపరులుగాను తయారు చేశాడు. 1984 సైజ్ గాంధీ పోరాటంలో 20 సంవత్సరాల సమీక్ష అడవి ఉద్యమం పాటల ఆచరణలో ఆ తర్వాత ప్రజాపంథా రాజకీయాలలో ఆయనదొక ముఖ్య పాత్ర. పార్టీకి దాదాపు 26 ఏళ్లకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా రెండు శతాబ్దాలు పైగా పనిచేశాడు. కొంత కాలం పాటు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా ఉన్నాడు. 2016 మార్చి 9వ తేదీన బ్రెయిన్ స్ట్రోక్ తో చనిపోయాడు. చనిపోయేనాటికి కామ్రేడ్ రవన్న వయసు 68 సంవత్సరాలు. కామ్రేడ్ రవన్న ఆశించిన సోషలిస్టు సమాజం స్వప్నం నూతన ప్రజాస్వామిక ఆశయం ఉన్నతమైనది. కామ్రేడ్ రవన్న బోధనల ద్వారా మనకు అర్థమవుతున్నది. ఫాసిస్టు పడగల బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు స్వైర విహారం చేస్తున్న సమయంలో కామ్రేడ్ రవన్న పదో వర్ధంతిని జరుపుకుంటున్నాం. దానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక పోరాటాన్ని అలాగే బలమైన సైద్ధాంతిక విప్లవ పోరాట ఉద్యమాన్ని నిర్మించడమే మన కర్తవ్యం గా తీసుకోవాలని కోరుతున్నాం. 10న హైదరాబాద్‌లో జరిగే రవన్న పదవ వర్ధంతి సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు రామ లక్ష్మణ్, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కె.లక్మి, టి.యు.సి.ఐ జిల్లా నాయకులు మురళి, రాజు, రవి నరసయ్య, ధరణి, రాజేశ్వర్, అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న ప్రగతి ప్రణాళిక పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు రూపొందించిన 99 రోజుల ప్రణాళికను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకుపోయిన ఫైళ్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల అధికారులు తమ పరిధిలోని పనులపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని, దశల వారీగా లక్ష్యాలను చేరుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపాలిటీలో అమృత్ పథకం కింద నిర్మిస్తున్న నీటి ట్యాంకు పనులను పరిశీలించి, నాణ్యతతో కూడిన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఇద్దరు కూలీల మృతి



**ప్రజాపక్షం / దండేపల్లి :** పొట్టకూటి కోసం వెళ్ళిన ఇద్దరు కూలీలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన మ్యాదరిపేట గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని మ్యాదరిపేటలో సోమవారం ఈ ప్రమాదం జరిగింది. మాదాపూర్ గ్రామానికి చెందిన చల్లా లక్ష్మీనారాయణ (45), వెల్గనూర్ గ్రామానికి చెందిన చందనగిరి నాగరాజు (35) రోజువారీ కూలీ పనుల కోసం మ్యాదరిపేట వెళ్లారు. అక్కడ ఒక పెట్రోల్ బంకుకు సంబంధించిన ఇనుప స్టాండ్‌ను తరలిస్తుండగా, పైన ఉన్న 11 కెవి విద్యుత్ తీగలు తగలడంతో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరిని కాపాడే ప్రయత్నంలో గంగాధర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతదేహాలతో ఆందోళనకు దిగారు. లక్సెట్టిపేట సిఐ రమణమూర్తి, ఎస్ఐ తహసీనోద్దీన్ అక్కడికి చేరుకొని బాధితులతో చర్చలు జరిపి బంక్ యజమాని తగు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుడు నాగరాజుకు భార్య మౌనిక, ఏడాది కుమారుడు ఉండగా, భార్య ప్రస్తుతం గర్భవతి. లక్ష్మీనారాయణకు భార్య నరసవ్వ, కుమార్తె అక్షిత ఉన్నారు. కుటుంబ యజమానులను కోల్పోవడంతో ఆయా కుటుంబాల్లో అంతులేని శోకం మిగిలింది.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్య నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఎల్. వనజ తెలిపారు.ఈ సందర్భంగా ఈ వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ బద్దం గోపి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజుతో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరానికి మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయభాస్కర్, స్టాఫ్ నర్స్ రాజేందర్, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, ఫార్మసిస్ట్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,వి ఓ ఏ లు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్టిజన్ కార్మికుల 'మహా ధర్నా'

### జయప్రదం చేయాలని గౌరీ నిరంజన్ పిలుపు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** విద్యుత్ రంగంలో గత కొన్ని సంవత్సరాలుగా శ్రమ దోపిడికి గురవుతున్న కార్మికుల పట్ల యాజమాన్యం ప్రదర్శిస్తున్న మొండి వైఖరి నిరసనగా,తమ న్యాయమైన ఐదు డిమాండ్ల సాధన కోసం మంగళవారం రోజు నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ గౌరీ నిరంజన్ పిలుపునిచ్చారు. ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్లు తొలగించి ఒకే సంస్థ, ఒకే రూల్ కింద ఎపిఎస్ఇబి నిబంధనలు వర్తింపజేయాలని అలాగే విద్యార్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.వీటితో పాటు అన్ మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించాలని, మీటర్ రీడర్లు, బిల్ కలెక్టర్లు, ఎస్.పి.ఎం కార్మికులకు జీఓ నెం.11 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతూ ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న ఆర్టిజన్,అన్ మ్యాన్డ్ కార్మికులు,మీటర్ రీడర్లు,బిల్ కలెక్టర్లు అందరూ పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొని కార్మిక ఐక్యతను చాటాలని,యాజమాన్యానికి తమ బలాన్ని చూపించి, ఈ పోరాటాన్ని జయప్రదం చేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి పనుల్లో పారదర్శకతే లక్ష్యం : డిఆర్‌డిఒ దత్తు



**ప్రజాపక్షం / తిర్యాని :** గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులు నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా సాగేలా చూడటంలో సోషల్ ఆడిట్ పాత్ర కీలకమని డిఆర్‌డిఒ దత్తు అన్నారు. సోమవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) వార్షిక సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపిడిఒ వేముల మల్లేష్‌తో కలిసి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులను సోషల్ ఆడిట్ బృందం సమగ్రంగా పరిశీలించినట్లు తెలిపారు. పనుల అమలు, వ్యయం, లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలపై గ్రామస్థుల సమక్షంలో వివరాలను వెల్లడించి వారి అభిప్రాయాలను స్వీకరించారు. ఉపాధి హామీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఉపాధి అవకాశాలు పెరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒలు, సిఆర్‌పిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ సొసైటీ వైస్ చైర్మన్‌ను కలిసిన నేతలు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ వైస్ చైర్మన్ ఫహీం కురేషిని హైదరాబాద్‌లో నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమాండ్ అలీ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా నిర్మల్ పట్టణ అభివృద్ధి,మైనార్టీ విద్యార్థుల సంక్షేమంపై వారు సుదీర్ఘంగా చర్చించారు.నిర్మల్ పట్టణంలో నూతన ఈద్గా ఏర్పాటు చేయాలని,అలాగే నిర్మల్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్‌లో మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని వారు విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా,నిర్మల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక నిధులు,సహాయ సహకారాలు అందించేలా ముఖ్య మంత్రితో మాట్లాడి చొరవ తీసుకోవాలని ఫహీం కురేషిని కోరారు.దీనిపై అయన సానుకూలంగా స్పందిస్తూ,విద్యా సంస్థల్లో సౌకర్యాల కల్పనకు,పట్టణ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో పారదర్శకతే లక్ష్యం : డిఆర్‌డిఒ దత్తు

**ప్రజాపక్షం/తిర్యాని:**గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులు నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా సాగేలా చూడటంలో సోషల్ ఆడిట్ పాత్ర కీలకమని డిఆర్‌డిఒ దత్తు అన్నారు. సోమవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్‌ఆర్ ఇజిఎస్) వార్షిక సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపిడిఒ వేముల మల్లేష్‌తో కలిసి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులను సోషల్ ఆడిట్ బృందం సమగ్రంగా పరిశీలించినట్లు తెలిపారు. పనుల అమలు, వ్యయం, లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలపై గ్రామ స్థల సమక్షంలో వివరాలను వెల్లడించి వారి అభిప్రాయాలను స్వీకరించారు. ఉపాధి హామీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఉపాధి అవకాశాలు పెరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒలు, సిఆర్‌పిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

### ఎంపిడిఒ సత్యనారాయణ సింగ్

**ప్రజాపక్షం / కాసిపేట :**నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిడిఒ సత్యనారాయణ సింగ్ అన్నారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం 11 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల అమలు, ఆర్థిక నిర్వహణ, పారదర్శకత, గ్రామ సభల నిర్వహణ, శానిటేషన్, ప్రభుత్వ పథకాల అమలు వంటి వివిధ అంశాలపై వార్డ్ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో వార్డ్ సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ షేక్ సద్దర్ అలీ, సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ, టిఓటిలు పి. సురేష్, రమేష్, ఎం. సురేష్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల బాధ్యతతోనే గ్రామాభివృద్ధి

**ప్రజాపక్షం / తిర్యాణి:**గ్రామ పంచాయతీ పరిపాలనలో వార్డ్ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని డిఆర్‌డిఒ దత్తు, ఎంపిడిఒ వేముల మల్లేష్ అన్నారు. సోమవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ చట్టాలపై రెండవ బ్యాచ్ వార్డ్ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టాల ప్రకారం వార్డ్ సభ్యులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తేనే గ్రామాల అభివృద్ధి వేగంగా జరుగుతుందని, గ్రామాభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని, గ్రామ సభల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. ఈ శిక్షణలో సుమారు 110 మంది వార్డ్ సభ్యులు ఎంపిఒ ప్రశాంత్, పాల్గొన్నారు.

## గోదావరి ఒడ్డున మెగాలిథిక్ మైక్రోలిథ్స్ టూల్స్ పరిశ్రమ..



**ప్రజాపక్షం/సోన్:** నిర్మల్ జిల్లా కేంద్రానికి సుమారు 16 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది.గోదావరి నది ఆదిమానవులకు నివాసయోగ్యంగా ఉండేది.నదీ పరిసర ప్రాంతంలో ఆది మానవులు సంచరిస్తూ వేటకు సంబంధించిన అనేక రకాల ఆయుధాలను తయారు చేసుకున్నట్లు ఇక్కడ వెలుగుచూస్తున్న గ్రూవ్స్ వల్ల తెలుస్తుందని ప్రముఖ చరిత్ర పరిశోధకుడు,కవి డాక్టర్ తుమ్మల దేవరావు తెలిపారు.రాతి పరువులపై లోతైన గీతలను గ్రూవ్స్ అంటారు.వీటి ద్వారా రాతి గొడ్డళ్ళు నూరుకోవడం,వేటకు సంబంధించిన ఆయుధాలకు అంచులు ఏర్పాటు చేసుకోవడం కత్తులు లేదా కత్తెర లాంటి పదునైన ఆయుధాలు తయారు చేసుకోవడం ఇక్కడ చేసేవారు.ఆదిమానవుల ఆయుధాలకు సంబంధించినటువంటి పరిశ్రమ ఇక్కడ ఉండేదని తెలుస్తుంది.దీనినే మెగాలిథిక్ మైక్రోలిథ్స్ టూల్స్ ఇండస్ట్రీగా పేర్కొంటారు.క్రీస్తుపూర్వం 4000 సంవత్సరాల నుండి పదివేల సంవత్సరాల మధ్య కాలంలో ఇక్కడ ఆయుధాలు తయారు చేసుకున్నట్లు లభించిన ఆధారాల వల్ల తెలుస్తుంది.వీటిలో మైక్రో బ్లేడ్స్,అదేవిధంగా బాణాల అంచులకు వాడే ఆరో పాయింట్స్,జంతువుల యొక్క చర్మాలను తొలచడానికి ఉపయోగించే స్క్రాపర్స్ అదేవిధంగా కోర్ స్టోన్స్ జామెట్రిక్ మైక్రోలిత్స్ లభించాయి.ఈ మైక్రోలిత్ ఇట్స్ యొక్క పరిమాణం 10.4 సెంటీమీటర్లు వరకు ఉన్నాయి.రాతి పరువుల పై అనేకచోట్ల ఆయుధాలు మెరుగుపరుచుకునే గ్రూవ్స్ ఉన్నచోటనే,వివిధ రకాల ఆదిమానవులు ఉపయోగించిన ఆయుధాలకు సంబంధించిన పనిముట్లు లభించాయి.సున్నితమైన పదునైన అంచులు ఉండటం వల్ల వేటకు ఉపయోగించే వారు అదేవిధంగా చర్మాన్ని కొలచడానికి ఉపయోగించినటువంటి బాణాలకు అంచులుగా ఏర్పరచుకోవడానికి అ చిన్న చిన్న ఆయుధాలను వాడినట్లు తెలుస్తుంది.గోదావరి పరివాహక ప్రాంతంలో అనేక ప్రాంతాలలో ఇటువంటి మెగాలిథిక్ మైక్రోలిథ్స్ టూల్స్ తయారు చేసే స్థలాలు ఉండడం గమనించవచ్చు.ఈ క్షేత్ర పరిశోధనలో డాక్టర్ తుమ్మల దేవరావుతో పాటు అబ్బడి రాజేశ్వర్ రెడ్డి,తుమ్మల సుజాత లు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం.. వైద్య శిబిరం ప్రారంభం



**ప్రజాపక్షం/దండేపల్లి:**ప్రజా ఆరోగ్యం, మెరుగైన వైద్య సేవలు ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని దండెపల్లి సర్పంచ్ రాజేశ్వర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వైద్యాధికారి డాక్టర్ సతీష్ తెలిపారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలకు నిపుణులైన వైద్య సేవలు అందించడమే ఈ 99 రోజుల శిబిరాల ముఖ్య ఉద్దేశమని, శిబిరంలో జనరల్ మెడిసిన్, స్త్రీ సంబంధిత వ్యాధులు, ఆర్థోపెడిక్, కంటి, పంటి, చిన్నపిల్లల వైద్య నిపుణులు 152 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా 72 రకాల పరీక్షలు, బిపి, షుగర్ నిర్ధారణ పరీక్షలు చేపట్టామని, గర్భిణీలకు రక్తహీనత పరీక్షలు చేసి ఐరన్ మాత్రలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పవన్, ఆదిత్య, కాసేపు, షబ్బీర్, లక్ష్మీ శ్రీ, పల్లవి, ప్రజాప్రతినిధి ముత్యాల శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ అవసరం

### కలెక్టర్ కె. హరిత



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్:**గర్భాశయ క్యాన్సర్ నివారణకు 9 నుండి 14 ఏళ్ల బాలికలందరికీ తప్పనిసరిగా హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. జిల్లా ఆసుపత్రి ఆవరణలో సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి సీతారాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెచ్‌పివి వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాక్సిన్ పట్ల ఎటువంటి అపోహలు అవసరం లేదని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఇది అందుబాటులో ఉంటుందని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే అర్హులైన బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విధులకు గైర్హాజరవుతున్న టిహబ్ మేనేజర్‌ను సస్పెండ్ చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి మహిళా సిబ్బంది కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఒ దత్తారావు, డిడబ్ల్యూఒ భాస్కర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్:**ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితుల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ పింఛన్ కోసం కోట సరిత, ఉపాధి కల్పించాలని జక్కుల శంకరమ్మ, పత్తి పంట నష్టపరిహారం కోసం యటకారి మల్లేష్, సాగు భూమి పట్టా కోసం మహల్కార్ రవి దరఖాస్తు చేసుకున్నారు. అలాగే తాగునీటి సమస్యపై పోతేపల్లి సర్పంచ్ దుర్గం పోషన్న, బావి మరమ్మత్తుల నిధుల కోసం రాథోడ్ హరి, కుల గణన సర్వే బకాయిల కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లు, భూమి వారసత్వ పట్టా కోసం డోంగ్రి తులసిరాం తమ వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## సాయి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం / బెజ్జూర్:**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం సోమిని గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఆత్రం సాయి భార్య స్వరూప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం బాధిత కుటుంబాన్ని బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. స్వరూప మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, పార్టీ పరంగా కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, మండల అధ్యక్షులు సారయ్య, నాయకులు మోహన్, బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ తగ్గించాలి..

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను సిలిండర్ పై 60 రూపాయలు పెంచి ప్రపంచంలో యుద్ధాలు వస్తే ప్రజలకు ఎలాంటి నష్టాలు ఉంటాయో చెప్పకనే చెప్పింది.అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై యుద్ధం చేస్తూ ప్రపంచంలోని ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది.ఇతర దేశాల్లో యుద్ధం జరిగిన మన దేశంపై దాని ప్రభావం ఎలా ఉంటుందో గ్యాస్ ధర పెంపుతో ప్రజలకు అర్థమైంది.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సర్కారు అనుసరిస్తున్న మెతక వైఖరి అమెరికాతో ఉన్నదోస్తానా ఈ దేశ ప్రజలకు నష్టం కలిగించేదిగా ఉన్నది.అక్కడ జరుగుతున్న యుద్ధాన్ని గమనించి ఇక్కడ గ్యాస్ ధరలను పెంచి ప్రజల నెత్తిన శఠ గోపం పెట్టిన నరేంద్ర మోడీ సర్కార్ తీరును ప్రజలందరూ వ్యతిరేకించాలని ప్రజలను కోరుతున్నాం.పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.అమెరికా సామ్రాజ్య వాదానికి భారతదేశాన్ని తొత్తుగా మార్చకూడదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.ఈ ప్రెస్ మీట్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ జిల్లా అధ్యక్షుడు దాకూర్ తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షుడు బర్కుంట గంగారం,వ్యవసాయ కార్మిక సంఘం దస్తురాబాద్ మండలా కార్యదర్శి భుక్య విలాస్,వ్యవసాయ కార్మిక సంఘం నిర్మల్ మండల మహిళా కన్వీనర్ సుంకరి లక్ష్మి ,వ్యవసాయ కార్మిక సంఘం సోన్ మండల కన్వీనర్ బక్కురి రవీందర్ లు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతతోనే సమాజ పురోగతి

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :**కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళల పాత్ర కీలకమని, వారి సాధికారతతోనే సమాజ పురోగతి సాధ్యమని టిఎస్ యుటిఎఫ్ మండల కార్యదర్శి సమతకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట్ మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కెజిబివి ప్రత్యేకాధికారి ఎన్. కవిత, సీనియర్ అసిస్టెంట్ కుక్ లలితను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలకు విద్య, ఉపాధి, నాయకత్వ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం. రాజకమలాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సిఆర్‌పిలు శ్రీనివాస్, శ్యామ్, కెజిబివి బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారం సకాలంలో అందించాలి

**ప్రజాపక్షం/పెంచికలపేట్:**అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందజేయాలని సర్పంచ్ పొట్టే ఉమ సూచించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట్ మండలంలోని బొంబాయిగూడ, దరోగపల్లి, మొట్లగూడ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం ఆమె బొట్టుపల్లి కృష్ణవేణితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం ఎల్లూరుగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, హరీష్, సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాక్ పార్లమెంట్

**ప్రజాపక్షం/కమ్మర్‌పలి:** మండలంలోని చౌట్‌పల్లి పిఎంశ్రీ జడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాకు పార్లమెంట్‌లో పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని తమకు కేటాయించిన మంత్రివర్గ శాఖల్లో ఒకవైపు రూలింగ్ పార్టీ, మరోవైపు అపోజిషన్ పార్టీ, స్పీకర్ అధ్యక్షతన మాకు పార్లమెంట్‌ను విజయవంతంగా చేపట్టారు. కార్యక్రమంలో ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంధ్రయ్య, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. మాకు పార్లమెంట్ కార్యక్రమాన్ని పిల్లలకు మంచి ట్రేనింగ్ ఇప్పించిన సోషల్ ఉపాధ్యాయులు రమేష్, శ్రీలతలను అభినందించారు.

## హైదరాబాద్ బస్సు నడపండి

**ప్రజాపక్షం /నందిపేట్:** నందిపేట్ మండల కేంద్రం నుంచి ఆర్‌టిసి బస్సు సర్వీస్ నడపాలని గ్రామ సర్పంచ్ సిలిండర్ లింగం, ఉప సర్పంచ్ రాంచందర్, వార్డు సభ్యులు ఆర్ ఎంను కోరారు. ఇక్కడ నుంచి విద్యార్థులు, వ్యాపారులు వెళుతుంటారని వారు ఆర్ ఎంను కోరారు. సమస్యను దృష్టిలో ఉంచుకొని బస్సు ప్రారంభించాలని కోరారు.

## ఎమ్మెల్యే కార్యకర్తలతో సమావేశం

**ప్రజాపక్షం/మాక్లూర్:** మండలంలోని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి మండల బూత్ అధ్యక్షుల, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామ స్థాయిలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బ్రహ్మానందం, నాయకులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన డిఎల్‌పిఒ

**ప్రజాపక్షం/మోర్తాడ్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రోజు నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని డిఎల్‌పీఓ శివరామకృష్ణ సందర్శించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వివరాలు తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి ప్రకృతి వనం చాలా ఆహ్లాదకరంగా ఉందని ఇక్కడ ప్రశాంత వాతావరణం కనిపిస్తుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ ఎంపీడీఓ తిరుమల, ఎంపీఓ శ్రీధర్, సర్పంచ్ బోగ ఆనంద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సైపోద్దీన్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## డ్రైనేజ్ మరమ్మతులు చేపడుతున్న మున్సిపల్ అధికారులు

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని పలు వార్డులలో మున్సిపల్ అధికారులు డ్రైనేజీ మరమ్మతులు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బోధన్ పట్టణాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ అధికారులు వెల్లడించారు.

# జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాల కోసం కృషి

**ప్రజాపక్షం/నిజామాబాద్:** పాత్రికేయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే నిజామాబాద్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా కృషి చేస్తామని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బస్వా గార్డెన్‌లో ప్రెస్‌క్లబ్‌లో ఇటీవల ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు పంచరెడ్డి శ్రీకాంత్, వాగ్మారే సుభాష్‌తో పాటు కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నగర మేయర్ కూరగాయల ఉమారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. జర్నలిస్టులనుద్దేశించి మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పాత్రికేయులు దేశంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. జర్నలిస్టులు లేనిది రాజకీయ నాయకులు లేరని తాను నమ్ముతానన్నారు. జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదన్నారు. జర్నలిజం ఎంతో ఎదిగిందని, గర్వంగా చెప్పాలంటే ఫోర్త్ ఎస్టేట్ అన్నారు. ప్రభుత్వాన్ని గాడిలో పెట్టాలన్న, రాజకీయ నాయకులతో మంచి పనులు చేయించాలన్న అది జర్నలిస్టులకే సాధ్యమన్నారు. రాజకీయ ప్రయాణంలో మీ పాత్ర ఎనలేనిదని, పత్రిక రంగానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. జర్నలిస్టులకు ఇంటి పట్టాలు ఇస్తామన్నారు. రూరల్‌లో కేశాపూర్ దగ్గర భూమి ఉదని రూరల్ ఎమ్మెల్యే చెబుతున్నారని, ఈ రోజు సాయంత్రం జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్డీఓ, తహసీల్దార్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సాధ్య సాధ్యాలు, అడ్డంకులు ఏంటి తెలుసుకుని ఇళ్ల స్థలాలు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు.



విధి నిర్వహణలో నిత్యం పని చేస్తూ జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సుఖంగా లేరని, సరైన జీతాలు రావని, తనకు తెలసన్నారు. కోవిడ్ తర్వాత సర్క్యులేషన్ తగ్గి యాజమాన్యాలు కూడా ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. తాను రోజు ఉదయాన్నే 4, 5 పేపర్లు చదువుతానని గుర్తు చేశారు. జర్నలిస్టులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిఎం మీ కళ్లలో ఆనందం చూపించేలా ఆ దిశగా అడుగులు వేస్తామన్నారు. జర్నలిస్ట్ తలుచుకుంటే ముఖ్యమంత్రులను సైతం గద్దె దించుతారని గతంలో రుజువు చేశారన్నారు. ఈ వృత్తి గొప్పదన్నారు.జర్నలిస్టులపై కర్క రమేష్‌తో పాటు సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నగేష్‌రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, సేవదళ్ జిల్లా అధ్యక్షులు వైసాక్షి సంతోష్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి వాగ్మారే సుభాష్, కోశాధికారి రాజ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి బొత్స రాజు, సీనియర్ జర్నలిస్టులు, పత్రికల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 20ఏళ్ల తరువాత ఏఆర్‌పి క్యాంప్‌లో వారపు సంత పునఃప్రారంభం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల పరిధిలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో గత రెండు దశాబ్ధాలుగా నిలిచిపోయిన వారపు సంత తిరిగి వైభవంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ పురమల వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఈ సంతను పునఃప్రారంభించారు. ఇకపై ప్రతి సోమవారం ఈ సంత కొనసాగుతుందని నిర్వాహకులు ప్రకటించారు. గత 20ఏళ్లుగా గ్రామంలో సంత లేకపోవడంతో ఏఆర్పీ క్యాంప్‌తో పాటు అంబం, దుబ్బాతండా, బ్రహ్మణపల్లి గ్రామ ప్రజలు నిత్యావసర సరుకులు, కూరగాయల కోసం ఎడపల్లి వీక్లీ మార్కెట్‌కు వెళ్లాల్సి వచ్చేది. ముఖ్యంగా రోజువారి కూలీ పనులకు వెళ్లేవారు సాయంత్రం వేళ్లలో దూర ప్రాంతాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ వినోద్ కుమార్, గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి, అందరి సహకారంతో సంతను మళ్లీ అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఉ ప సర్పంచ్ బాబా, పలువురు సర్పంచులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ ఆర్థిక సాయాన్ని పెంచాలి...

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్:** కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ ఆర్తిక సాయాన్ని పెంచాలని, ఈ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని ప్రస్తుత పరిస్తితుల్లో వివాహ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో షాదీముబారక్ కళ్యాణలక్ష్మి పథకాల కింద అందిస్తున్న ఆర్తిక సాయాన్ని ప్రభుత్వం పెంచాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. సోమవారం ఇందూరు నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో 326 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 3,24,37,584 విలువైన కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్తికంగా అండగానిలిచే కళ్యాణ లక్ష్మి , షాదీముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం కింద రూ. లక్షతో పాటు ఒక తులం బంగారం అందిస్తామని ఇచ్చిన హామీని కూడా




అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలా చేస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలకు మరింత ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నగర మేయర్ కూరగాయల ఉమారాణి, కార్పొరేటర్లు బట్టు రాఘవేందర్, నాగోల్ల లక్ష్మినారాయణ, బంటురాము, చింత కాయల రాజేందర్, మమతా, చిరంజీవి, మురళి, న్యాలం రాజు, పరమేష్, గంధం మమత, పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు, లబ్ధిదారులు, స్తానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చౌట్‌పల్లిలో వైద్య శిబిరం

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండంలోని చౌట్‌పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈ శిబిరం స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొని 243 మంది వైద్య పరీక్షలు చేయగా 27 మందికి రక్త పరీక్షలు చేశామన్నారు. అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ కీర్తిప్రియ పిల్లల వైద్యులు డాక్టర్ శరత్, కంటి వైద్యులు డాక్టర్ సంకీర్తన, ఆర్థోపెడిక్ డాక్టర్ శుభం డెంటల్ డాక్టర్ ప్రవీన్, జనరల్ వైద్యులు డాక్టర్ మోసిన్ పాల్గొని వైద్య సేవలందించారు. మహబూబ్, జిలాడీపీయం వెంకటేష్, ఎపియం కిరణ్, హెచ్‌ఈఓ సత్యనారాయణ,సూపర్‌వైజర్లు స్వరూప, పద్మ, పవన్, రాంబాబు, మధు, వినీత్, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్:** విద్యార్థి దశలో క్రమశిక్షణ అలవర్చుకోవాలని, మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టివిస్‌ఎ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం, సెమినార్ మానిక్‌భండార్‌లోని కాకతీయ మహిళ ఇంజనీరింగ్ విద్యార్థులతో నిర్వహించగా జిల్లా కార్యదర్శి కార్యదర్శి జ్వాల అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కిరణ్, మహిళ ఎస్సై భరోసా ఇన్‌చార్జి పుష్పవతి, కోఆర్డినేటర్ రోజా, అడ్వయిజర్ దయానా గీతిక, డాక్టర్ ప్రతిమారాజ్, జాబీన్, మానస, విద్యార్థులను మహిళలనుద్దేవించి మాట్లాడారు. విద్యార్థి దశ సరైందిగా ఉంటే జీవితాలు వెలుగులు వస్తాయన్నారు. మహిళలు జీవితంలో రాణించాలంటే చదువు తప్పనిసన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా మా సంఘం తరపున ఉంటామన్నారు. కార్యక్రమంలో అనూష, నిఖిత, అర్చన, శివ పాల్గొన్నారు.

## వెల్‌నెస్ జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డుల పంపిణీ అభినందనీయం : ఎమ్మెల్సీ

**ప్రజాపక్షం/నిజామాబాద్:** వెల్‌నెస్ హాస్పిటల్ యాజమాన్యం ఉచితంగా హెల్త్ కార్డులు ఇవ్వటం గొప్ప విషయమని టీపీసీసీ అధ్యక్షులు , ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ అసద్‌ఖాన్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ రామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు అందజేసి మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వానికి బాసటగా నిలిచేందుకు వెల్‌నెస్ ఆస్పత్రి యాజమాన్యం ఉచిత హెల్త్ కార్డులు ఇవ్వటం అభినందనీయమన్నారు. మేనేజింగ్ డైరెక్టర అసద్‌ఖాన్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా తమ వంతుగా విధి నిర్వహణలోని జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డులు అందిస్తున్నామన్నారు. 7 బ్రాంచ్‌లను ఎక్కడైనా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చన్నారు. ఐపి పూర్తిగా ఎలాంటి అత్యవసర చికిత్సలు ఉచితమని, ఓపీలో మెడికల్ 20 శాతం ల్యాబ్ 30 శాతం రాయితీ ఇస్తున్నామన్నారు. ఈ పంపిణీలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మంచిరెడ్డి శ్రీకాంత్, వాగ్మారే సుభాష్, కోశాధికారి రాజ్‌కుమార్, వెల్‌నెస్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణరెడ్డి, ఆపరేషన్స్ మేనేజర్ హరికృష్ణ, ఎజిఎం వినోద్‌కుమార్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 20ఏళ్ల తరువాత ఏఆర్పీ క్యాంప్‌లో వారపు సంత పునఃప్రారంభం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల పరిధిలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో గత రెండు దశాబ్ధాలుగా నిలిచిపోయిన వారపు సంత తిరిగి వైభవంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ పురమల వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఈ సంతను పునఃప్రారంభించారు. ఇకపై ప్రతి సోమవారం ఈ సంత కొనసాగుతుందని నిర్వాహకులు ప్రకటించారు. గత 20ఏళ్లుగా గ్రామంలో సంత లేకపోవడంతో ఏఆర్పీ క్యాంప్‌తో పాటు అంబం, దుబ్బాతండా, బ్రహ్మణపల్లి గ్రామ ప్రజలు నిత్యావసర సరుకులు, కూరగాయల కోసం ఎడపల్లి వీక్లీ మార్కెట్‌కు వెళ్లాల్సి వచ్చేది. ముఖ్యంగా రోజువారి కూలీ పనులకు వెళ్లేవారు సాయంత్రం వేళ్లలో దూర ప్రాంతాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ వినోద్ కుమార్, గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి, సహకారంతో సంతను మళ్లీ అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో 5కె రన్

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ సెక్రటరీ, సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా 4వ రోజు పట్టణంలోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్‌పర్సన్ బొదిరే నాగమణి స్వామి హాజరై మాట్లాడారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం 5కె రన్ నిర్వహించామన్నారు. పట్టణంలోని అర్బన్ పార్క్‌లో చేపట్టిన కంపోస్ట్ ఎరువు తయారీ విధానాన్ని చైర్‌పర్సన్ పరిశీలించారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.